## లోక్ అదాలత్‌లో 201 కేసులు పరిష్కారం



పరిగి కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అధ్యక్షతన నిర్వహిస్తున్న లోక్ అదాలత్

పరిగి, డిసెంబర్ 14 : పరిగిలోని కోర్టులో శనివారం జరిగిన నేషనల్ లోక్ అదాలత్‌లో 201 కేసులను పరిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 77 డ్రంకెన్ డ్రైవ్, ఒక సివిల్, 12 ఎక్సైజ్, పీఎల్‌సీ 2, సైబర్ క్రైమ్ 49, సీసీ ఎల్ ఎ 42, సీసీ 17, ఎస్‌టీసీ ఎల్ ఎ ఒక కేసు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి భక్తకుమార్, న్యాయవాదులు బాలముకుందం, పి.శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాములు, వెంకట్‌రెడ్డి, నరసింహారావు, రామూయాదవ్, ఖైసర్‌పాషా, కృష్ణారెడ్డి, శివారెడ్డి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి

తాండూరు రూరల్, డిసెంబరు 14 : సమగ్ర సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్‌లో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరానికి వెళ్లి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీఐ కార్మికుల గ్రాట్యుటీ మంజూరు



సీసీఐ జీఎం అమిత్‌రంజక్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తాండూరు రూరల్, డిసెంబరు 14 : మండల పరిధిలోని కరణ్‌కోటలో ఉన్న సీసీఐ కార్మికులకు గ్రాట్యుటీ మంజూరైనట్లు కార్మిక నాయకుడు, ఎంపీటీసీ రాజ్‌కుమార్ అన్నారు. మూడు నెలలుగా యాజమాన్యంతో చేసిన పోరాట ఫలితం దక్కిందని పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వమిస్తూ, పదవీ విమరణ పొందిన వారికి గ్రాట్యుటీ మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇంకా కొందరివి పెండింగ్‌లో ఉన్నాయని, వారికి కూడా త్వరలో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సీసీఐ యాజమాన్యాన్ని కోరారు. గ్రాట్యుటీ మంజూరు కావడంపై పలువురు కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మెనూ తప్పనిసరిగా పాటించాలి

- విద్యార్థులకు పౌష్టికాహారం, మెరుగైన బోధన
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
- గురుకులాలు, పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభం



పరిగి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



తాండూరు : విద్యార్థులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పరిగి, డిసెంబర్ 14 : ప్రభుత్వం సూచించిన మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శనివారం పరిగిలోని ఎంజేపీటీ బీసీ గురుకులం, మైనారిటీ గురుకులం, విద్యారణ్యపురిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులంలో కామన్ డైట్ మెనూను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయా హాస్టళ్లలో స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ హరిత, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌లతో కలిసి విద్యార్థులకు అందిస్తున్న వసతులు, బియ్యం, ఇతర పదార్థాలతోపాటు భోజనం తయారీను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మెరుగైన బోధన, ఆరోగ్యం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కాస్మొటిక్, డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు పాల్గొన్నారు.

**కామన్ మెనూ కరపత్రం ఆవిష్కరణ**

**తాండూరు :** తాండూరు మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ విద్యార్థులతో శనివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి కామన్ మెనూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో..**

**నవాబుపేట :** మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నోడల్ అధికారులు భోజనం చేశారు. శనివారం ఎస్సీ హాస్టల్‌లో నోడల్ అధికారి అజయ్ కుమార్, బీసీ హాస్టల్‌లో ఎస్సై అరుణ్ కుమార్ ప్రభుత్వం విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మెస్ చార్జీల తీరును విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు అధికారులు కలిసి భోజనం చేశారు. విద్యార్థులు చదువుకుని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, హాస్టల్‌కు మంచి పేరు తీసుకురావాలని గుర్తుజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం, వార్డెన్ శుక్రవర్ధన్‌రెడ్డి, హాస్టల్ సిబ్బంది, వారి తల్లి దండ్రులు ఉన్నారు.



మర్పల్లి : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

**నాణ్యమైన భోజనం అందజేయాలి**

**పూడూరు :** వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందజేయాలని ఎంపీడీవో పాండు, తహసీల్దార్ భరత్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు నూతన కామన్ డైట్ మెనూ ప్రవేశ పెట్టిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలోని పిల్లల తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ.. హాస్టల్ వార్డెన్ వంటల నిర్వాహకులకు రోజు వారీ మెనూ ప్రకారం విద్యార్థులకు టిఫిన్, గుడ్లు, నాణ్యమైన కూరగాయలతో భోజనం అందజేయాలని పేర్కొన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వార్డెన్ మాషియోద్దీన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి**

**మర్పల్లి :** మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం, సిరిపురం బాలుర వసతి గృహంలో తహసీల్దార్ మునిరొద్దీన్, ఎంపీడీవో రాజమల్లయ్య, ఎస్సై సురేశ్ శనివారం నూతన డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. కుళ్లి పోయిన కూరగాయలు వాడరాదన్నారు. వంటగదితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వార్డెన్ తుల్జారామ్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు..

**సద్వినియోగం చేసుకోవాలి**

**ధారూరు :** విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ధారూరు మండల ప్రత్యేక అధికారి మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులతో కలిసి సందర్శించారు. విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. అంతకు ముందు నూతన మెనూను ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతి నిధులు తదితరులు ఉన్నారు.



నవాబుపేట : ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న నోడల్ ఆఫీసర్ అజయ్ కుమార్



ధారూరు :నూతన మెనూను ప్రారంభిస్తున్న మండల ప్రత్యేక అధికారి మల్లేశం



పూడూరు : బాలుర వసతి గృహంలోని విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

## విద్యార్థులు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు

పరిగి, డిసెంబర్ 14 : ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, విద్యా కమిషన్ సభ్యుడు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పరిగిలో టీఎస్ యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ సభలలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. పాఠశాలలను పటిష్టవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, రాములు, నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూటీఎఫ్ మహాసభ

సిటీబ్యూరో, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా 6వ మహాసభ దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో శనివారం జరిగింది. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజారావు, ఉపాధ్యక్షులు రేణు, నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందిస్తున్నాం



చిన్నారులతో మాట్లాడుతున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్

ఆర్కేపురం, డిసెంబర్ 14 : అంగన్ వాడీ సెంటర్లో చిన్నారులకు పౌష్టికారాన్ని అందిస్తున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ పేర్కొన్నారు. మన్సూరాబాద్ బీసీ బాలికల హాస్టల్‌లో మెనూ చార్జీలు పెరిగిన సందర్భంగా శనివారం అనితా రామచంద్రన్ ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌ను-5 సందర్శించారు. యాప్‌లో పిలల్ల అటెండెన్స్‌ను చెక్ చేశారు. గర్భిణులు ఆరోగ్యలక్ష్మి కార్యక్రమానికి హాజరవుతున్నారా.. అని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందుతున్న సదుపాయాలు, ఫుడ్ స్టోర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కవిత, హర్షిత, గీత, గంగా పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్

- ఒకరి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు
- గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన



చల్లా లోహిత్(ఫైల్)

శేరిలింగంపల్లి, డిసెంబర్ 14: టిప్పర్ వాహనం ఓ ద్విచక్ర వాహహాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం జిల్లా, ఉప్పలపాడు, లక్ష్మీనర్సింహాపురం గ్రామానికి చెందిన చల్లా లోహిత్(24) ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సమీపంలో గౌలిదొడ్డిలోని జగన్‌రెడ్డి మెన్స్ పీజీ హాస్టల్‌లో నివసిస్తున్నాడు. లోహిత్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో స్నేహితుడు బీహెచ్ఈఎల్ ప్రాంతానికి చెందిన రావిపూడి సాయి మహేశ్‌బాబు(24)తో కలిసి ద్విచక్ర వాహనంపై ప్లిఫ్‌సైడ్ రెస్టారెంట్ వైపు నుంచి ఐసీఐసీఐ టవర్స్ వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలో అన్వయ కన్వెన్షన్ సమీపంలో గౌలిదొడ్డి వైపు నుంచి ఔటర్ సర్వీస్‌రోడ్డు వైపు వెళ్తున్న టిప్పర్ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో లోహిత్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా.. మహేశ్‌బాబు తీవ్రగాయాలకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం మహేశ్‌బాబును సమీపంలోని కాంటినెంటల్ హాస్పిటల్‌కు తరలించారు. లోహిత్ మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి మృతుడి అన్న చల్లా నవనీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, టిప్పర్ నిర్లక్ష్యంగా దూసుకువచ్చి బైక్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆర్టీసీ బస్సులో బంగారం అపహరణ

మన్సూరాబాద్, డిసెంబర్ 14: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధురాలి బ్యాగులో నుంచి బంగారు ఆభరణాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, సాగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని మల్లికార్జుననగర్‌లో కుటుంబసభ్యులతో కలిసి కొత్తపల్లి వసుమతి(63) నివాసముంటుంది. ఈనెల 12వ తేదీన ఘట్కేసర్‌లోని ఓ వివాహానికి హాజరైంది. శుభకార్యం ముగిసిన అనంతరం తన మెడలోని మూడు తులాల బంగారు నాను(బంగారు చైన్) బ్యాగులో భద్రపర్చుకున్నది. ఘట్కేసర్ నుంచి ఉప్పల్.. ఉప్పల్ నుంచి మరో బస్సులో సాగర్ రింగ్‌రోడ్డు సమీపం మల్లికార్జుననగర్‌లోని తన ఇంటికి తిరిగి వచ్చింది. ఈనెల 13న ఉదయం బంగారు ఆభరణాన్ని బీరువాలో భద్రపర్చేందుకు బ్యాగులో చూడగా కనిపించలేదు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన బంగారు ఆభరణాన్ని దొంగిలించారని వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సమాచారం ఇవ్వకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు

**మండి పడుతున్న ఆయా వార్డుల కౌన్సిలర్లు**

వికారాబాద్, డిసెంబర్ 14 : కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదేశాలతోనే వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు కొనసాగుతున్నాయి. స్థానిక బీఆర్‌ఎస్ కౌన్సిలర్లకు సమాచారం లేకుండానే ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. వికారాబాద్ మున్సిపల్‌లో 34 వార్డులు ఉన్నాయి. ఇందులో బీఆర్‌ఎస్ పార్టీ తరపున గెలిచిన వారు 26 మంది కాగా.. 6 గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీలో 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. కౌన్సిలర్లను సంప్రదించకుండా కాంగ్రెస్ పార్టీ వారే ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం సరి కాదని మండిపడుతున్నారు. ఒక వార్డుకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయో తెలియడం లేదన్నారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారా? లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోవడంపై బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వార్డు ఆఫీసర్లు వత్తాసు పలుకుతున్నారన్నారు.

## కస్టడీ ముగియక ముందే ఏసీబీ కోర్టుకు నికేష్‌కుమార్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా నీటి పారుదల శాఖలో ఏఈఈ హెరుర్ నికేష్‌కుమార్‌ను కస్టడీ సమయం ముగియక ముందే ఏసీబీ కోర్టు ఎదుట శనివారం హాజరుపర్చారు. నిందితుడిని నాలుగు రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు జడ్జి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రం 5 గంటల లోపు కోర్టు ముందు హాజరుపర్చాల్సి ఉండగా.. ఒక్కరోజు ముందుగానే విచారణ ముగించి ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపర్చడం జరిగింది. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఏసీబీ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఉద్యోగంలో చేరిన తేదీ 2-9-2013 నుంచి 30-5-2024 వరకు అక్రమంగా సంపాదించిన డబ్బుతో రూ.9,29,28,500 విలువ కలిగిన ఆస్తులను కొనుగోలు చేసినట్టు ఏసీబీ విచారణలో వెల్లడైంది. తన సంపాదన ప్రకారం కోటి రూపాయలు రాబడి- 30 లక్షల ఖర్చును సూచించినట్టు ఆధారాలు చూయించినట్లు వివరించారు. రూ.70లక్షల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ డివిజన్ నం.1 రెడ్‌హిల్స్‌లో ఏఈఈగా ఉద్యోగాన్ని నిర్వహిస్తూ అక్రమ సంపాదన ద్వారా రూ.8,59,28,500 ఆస్తులను తన పేరిట ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. కస్టడీ సమయంలో నిందితుడి నుంచి సేకరించిన వివరాల ప్రకారం సాక్ష్యాధారాల్ని కోర్టుకు సమర్పించనున్నది. నిందితుడి తండ్రి చిన్న వ్యాపారి, తల్లి మహాలక్ష్మి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

## దేవాలయంలో చోరీకి యత్నం
## పాత నేరస్తుడి అరెస్ట్



నర్సింహచారి

మన్సూరాబాద్, డిసెంబర్ 14: అయ్యప్పస్వామి దేవాలయంలో హుండీలోని నగదును ఈనెల 9న చోరీకి యత్నించిన ఓ పాత నేరస్తుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, చింతల్, వాజ్‌పేయ్‌నగర్‌కు చెందిన శ్రీరామ్ నర్సింహచారి(38) వృత్తిరీత్యా డ్రైవర్. వచ్చిన జీతంతో జల్సాలు, కోరికలు తీర్చుకోవడం కష్టంగా ఉండటంతో దొంగతనాలు చేస్తున్నాడు. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేసిన కేసుల్లో అరెస్ట్ చేసి జైలుకు పంపగా.. నవంబర్ చివరి వారంలో జైలు నుంచి విడుదలయ్యాడు. శ్రీరామ్ నర్సింహచారి 23 కేసుల్లో నిందితుడు. జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ నర్సింహచారిలో మార్పు రాలేదు. మన్సూరాబాద్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలోకి ఈనెల 9న అర్ధరాత్రి చొరబడి హుండీని అపహరించాడు. హుండీని బైకుపై తీసుకెళ్లేందుకు యత్నిస్తుండగా.. అటుగా వచ్చిన యువకులు గమనించి కేకలు వేశారు. హుండీని అక్కడే వదిలి ఆ యువకులను కత్తితో బెదిరించి పరారయ్యాడు. అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరాలో లభించిన ఆధారాలతో నర్సింహచారిని పోలీసులు గుర్తించారు. పాత నేరస్తుడైన నర్సింహచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

BEFORE THE SOLI ARBITRATER / ASST. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 264 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
V.Raju Naik and Others ...OPPONENTS
NOTICE
2. S. Anuradha D/o S. Ananthaiah, Aged: 36 Years, Occ: Secondary Grade Teacher,O/o Primary School at Hanmapur (V), Peddemul (M), Vikarabad (I). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 297 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
R.Umapathi and Others ...OPPONENTS
NOTICE
2. K.Sangameshwar S/o K.Baswaraj, Aged: 43 years, Occ:Secondary Grade Teacher, O/o M.P. Primary School, at Tirampally (V&M), Vikarabad (D). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 289 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Abdul Khadar and Others ...OPPONENTS
NOTICE
1. Abdul Khadar, S/o. Abdul Latheef, Aged: 52 years, Occ: Business R/o.H.No.3-33, Mujahidpur (V), Kulkacherla(M), Vikarabad(D).
2. Kalida Begum, D/o MD Ismail, Aged: 37 years, Occ. Secondary Grade Teacher. O/o Primary School at Ram Reddy Pally(V), Kulkcherla(M), Vikarabad(D). ...Opponents No. all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 295 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Mohammad Haneef and Others ...OPPONENTS
NOTICE
1. Mohammad Haneef S/o MD Jafar, Aged: 39 years, Occ: Business,R/o H.No.2-15, Chowdapur (V),Kulakcherla (M),Vikarabad (D).
2. M.Suresh, S/o M. Chennaiah, Aged: 42 years, Occ: Secondary Grade Teacher O/o Primary School, at Mandipal (V), Kulakcherla (M), Vikarabad (D).
3. N.Shivaram, S/o N.Narsimulu, Aged: 31 years, Occ:Secondary Grade Teacher,O/o Primary School, at Mandipal (V), Chowdapur (M), Vikarabad (D).
4. K.Krishnaiah, S/o K.Kistaiah, Aged: 31 years, Occ: Secondary Grade Teacher,O/o Primary School,at Heerlavag Thanda (V), Chowdapur (M), Vikarabad (D). ...Opponents No all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 296 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
M.Suresh and Others ...OPPONENTS
NOTICE
1. M.Suresh S/o M.Chennaiah, Aged: 42 years, Occ: Secondary Grade Teacher, O/o Primary School, at Mandipal (V), Chowdapur (M), Vikarabad (D).
2. C.Mogulaiah, S/o Chennaiah, Aged: 49 years, Occ: Secondary Grade Teacher O/o Primary School, at Vittalapur (V), Chowdapur(M), Vikarabad (D).
3. K.Krishnaiah, S/o K.Kistaiah, Aged: 31 years, Occ: Secondary Grade Teacher,O/o Priary School,at Heerlavag Thanda (V), Chowdapur (M), Vikarabad (D).
4. N.Shivaram, S/o N.Narsimulu, Aged: 31 years, Occ:Secondary Grade Teacher, O/o Priary School, at Mandipal (V), Chodapur (M), Vikarabad (D). ...Opponents No all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 298 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
N.Budya and Others ...OPPONENTS
NOTICE
3. A.Jhonson S/o A.David, Aged: 52 years, Occ:Office Subordinate, O/o S.G.M Govt Polytechnic at Abdullapurmet, Ranga Reddy Dist. ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-AII
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962